జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 15 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### –భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



*భద్రాచలం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)*

భద్రాచలం పట్టణంలో దొంగతనాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అయ్యప్పకాలనీ, రెవెన్యూ కాలనీవాసులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా కాలనీల్లో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటుండంతో ఆయా కాలనీల్లో పెద్దలు కమిటీలు వేసుకుని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలను

మిగతా 2 లో...

## అక్రమంగా తరలిస్తున్న 280 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



*ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి :*

అక్రమంగా తరలిస్తున్న 280 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. శుక్రవారం బర్లగూడెం, మర్రిగూడెం గ్రామాలలో కొమరారం పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా బోడు వైపు నుండి ఒక లారీ రాగా దానిని ఆపి చెక్ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసిందని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. లారీలో ఉన్న లాలు అనే వ్యక్తిని విచారించగా తాను అన్ని గ్రామాలు తిరుగుతూ ప్రజల దగ్గర రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొంటూ, ఎక్కువ రేటుకు కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన గౌతమ్ కు విక్రయించడం జరుగుతుందన్నారు. టేకులపల్లి మండలం కిష్టారం నందు రేషన్ బియ్యాన్ని లారీలో లోడ్ చేసుకొని ఖమ్మం వెళ్తుండగా మార్గమధ్యంలో మర్రిగూడెం వద్ద 250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నామని, కొమరారం పిఎస్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి పిడిఎస్ బియ్యాన్ని తగు చర్య నిమిత్తం సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వారికి అప్పగించనైనది. మొత్తం ఐదుగురు నిందితులలో నలుగురి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.



## సర్కారు బడుల... సిత్రాలు చూడు..

### ఎజెన్సీలో విద్య అందని ద్రాక్షేనా...?

### అడిగేవారు లేక అడ్డగోలు విధులు

### వస్తారు.. వెళ్తారు.. అంతా మాయిష్టం

### కలెక్టర్ సార్ దృష్టి సారించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :*

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్యా బోధనకు అనేక రకాలుగా కసరత్తులు చేస్తూ పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణలను సైతం ఇస్తూ తరగతి గదిలో విద్యార్థులకు కృత్యాధార బోధనను అందించాలని ప్రభుత్వాలు నెత్తి నోరు మొత్తుకుంటున్నా కొందరు ఉపాధ్యాయుల్లో నిర్లక్ష్యం వీడనుంది. పాఠశాలలకు వచ్చే పంతుళ్లు సమయ పాలన పాటించక పోవడంతో పాటు ఇష్టానుసారంగా విధులు నిర్వహించడంతో అనుకున్న లక్ష్యాలను విద్యార్థుల నుంచి రాబట్టుకునే పరిస్థితి లేకపోవడంతో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఏజెన్సీ ప్రాంతాలలో నిర్వహిస్తున్న కొన్ని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని గమనిస్తే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన విద్యార్థులకు మెరుగైన విద్య అందని ద్రాక్షగా మారింది. ప్రధానంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్కువ మొత్తంలో ఏజెన్సీ ప్రాంతాలు ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పని తీరు చూస్తే నవ్విపోదురు గాక . ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చి హాజరు శాతాన్ని పెంచేందుకు

మిగతా 2 లో...

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:*

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శుక్రవారం మండలంలోని రొంపేడు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినీలతో మాట్లాడి వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారని, టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారని, పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా అని మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటని, మోనూ

మిగతా 2 లో...

## గిరిబిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఐటీడీఏ పీవో రాహుల్




*భద్రాచలం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి ):*

గిరిజన విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాల, బాలికలు తమ కోర్సులను విజయవంతంగా పూర్తిచేసి తదుపరి కోర్సులు ఏం చదివితే ఎలాంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగిన ఎంపిక చేసుకుని విద్యలో రాణించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కూనవరం రోడ్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పీవో మాట్లాడుతూ ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య, ఉద్యోగ సమాచారం కోసం ప్లెక్సీలను

మిగతా 2 లో...

## చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలను నియంత్రించవచ్చన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, దొంగతనాలను నియంత్రించాలంటే మీ అందరి సహకారం కూడా కావాలని వారికి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, గంజాయి ఇతరత్రా మారకద్రవ్యాల పట్ల పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఐ రమేష్, ఆయా కాలనీల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిబిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని, ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని.. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాల, బాలికల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిలో విద్యాప్రమాణాలు మరింత పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై పూర్తి అవగాహన కల్పించాలని, ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా ఉపాధ్యాయులు బాల, బాలికల విద్యాప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించి స్టడీ అవర్స్ ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్షను నిర్వహిస్తున్నామని, ప్రతి స్కూల్ నుంచి ఐదుగురు పిల్లలను ఎంపిక చేసి ప్రోత్సాహక పరీక్షకు పంపాలన్నారు. పది, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో గిరిజన విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణతశాతం పెంచుకోవచ్చన్నారు కెరీర్ గైడెన్స్‌పై తహశీల్దార్ అధికారులతో కలిసి పిల్లలకు అవగాహన కల్పించి ప్రయోజనాలను అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు నిర్వహించాలన్నారు. కెరీర్ గైడెన్సు సంబంధించి బాల, బాలికలను సమీక్షలో అడిగి వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, డీడీలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఏసీఎంహో రమణయ్య, ఐటీడీఏ స్పెషలాఫీసర్లు, ఏటీడీవోలు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఎలా ఉందని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినికి వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు..ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు తహసిల్దార్ కోట రవి కుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సర్కారు బడుల సిత్రాలు చూడు..

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు పెడుతుంది. ప్రభుత్వ డబ్బులు ఖర్చు పెట్టినంతగా పాఠాల బోధనలలో పంతుళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తరగతుల వారీగా కనీస సామర్థ్యాలు పెంచే పరిస్థితి కూడా కనపడడం లేదు. అందుకు కారణం ఉపాధ్యాయులు అనేక సాకులు చెపుతూ బడులకు డుమ్మా కొట్టడమే ప్రధాన కారణం. మండలంలోని ఏజెన్సీ ప్రాంతాలు కొత్తగూడెం నుంచి దూరాబారంగా ఉండడంతో సందర్శించాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరించడంతో ప్రభుత్వ పాఠశాలలలో పాఠాలు అందనంత దూరంగా ఉన్నాయి. అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వంతుల వారీగా ఒకరోజు ఒక టీచర్ హాజరు అయితే మరో టీచర్ ఎలాంటి అనుమతి లేకుండా ఎంచక్కా ఎగ్గొట్టి వారి వారి సొంత పనులకు వెళ్తున్నారు. మరుసటి రోజు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులే బడికి వచ్చి దర్జాగా హాజరు వేసుకుంటున్నారు. ఒక వేళ సమాచారం తెలుసుకుని అధికారులు పరిశీలనకు వెళ్తే సమాచారం అందేలోపే సంబంధిత ఉపాధ్యాయ రిజిష్టర్లో డుమ్మా కొట్టిన టీచర్ పేరుతో లీవ్ లెటర్ ప్రత్యక్షమవుతుంది. ప్రధానంగా ప్రాథమిక పాఠశాలల్లో ఇలాంటి వంతుల వారి తంతు నిత్యం జరుగుతూనే ఉంది. ప్రభుత్వ పరంగా పాఠశాలలకు విడుదలయ్యే నిధులు పూర్తి స్థాయిల్ బడులకు వెచ్చించకుండా సొంత ప్రయోజనాల కోసం పాఠశాలల సొమ్మును దిగమింగిన ప్రబుద్ధులు లేకపోలేదు. పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించి పిల్లల ప్రగతికి సోపానాలు కావల్సిన పాఠశాలలు కొందరు ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో సామర్థ్యాలు సాధించకుండా సతికలపడుతున్నాయి. దీనిని బట్టి చూస్తే తరచూ డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులకు అండగా ఉపాధ్యాయ సంఘాలు కూడా ఊతమిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా పల్లె ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పాఠశాలలు పరిశీలన లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్టారాజ్యమేలుతున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణపై దృష్టి సారించి విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని పిల్లల తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# భద్రాద్రిలో ఘనంగా లక్ష్మీనారసింహ యజ్ఞరాజం







**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** భద్రాద్రి దివ్య క్షేత్రం లోని గో గోవిందా కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో డా. శ్రీమాన్ కృష్ణ చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో దేశ చరిత్ర లోనే మునుపెన్నడు జరగని విధంగా 9 లక్షల గోమయ పిడకలతో 5 రోజులపాటు విశేషమైన హోమ ద్రవ్యాలు, పరిమళ కుసుమాల తో అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ ల్పవృక్ష లక్ష్మీనారసిం హ యజ్ఞరా జం నిర్వహించనున్నారు . అందులో భాగంగానే మొదటి రోజు శుక్రవారం శ్రీ సూక్త సంపుటిత సహస్ర కమల శ్రీ మహాలక్ష్మి హోమాన్ని జరిపారు. ఈ సందర్బంగా చైతన్య మాట్లాడుతూ ఈ హోమం లో పాల్గొన్న వారికి ఆర్థిక బాధలు గ్రహ,ఋణ భాధలు తొలగి, ఇంట్లో లక్ష్మీ నివాసం స్థిరంగా ఉంటుందని అన్నారు. ఈ హోమానికి వేలాదిగా భక్తులు హాజరై జయప్రదం చేశారు. కన్నుల విందు గా ఐదు రోజుల పాటు జరగనున్న ఇంతటి మహా యజ్ఞం భద్రాద్రిలో జరగడం మన పూర్వజన్మ సుకృతం అని, లోక క్షేమం కొరకు సాగుతున్న ఈ మహాయజ్ఞంలో పాల్గొనటం మా అందరి అదృష్టం అని, గో గోవింద కల్ప వృక్ష నరసింహస్వామి ఆశ్రమంలో సాలగ్రామ నరసింహుడికి ముడుపులు కట్టి 21 రోజుల్లో మా కోరికలు తీరాయిని, కొందరు భక్తులు ఈ ఆశ్రమం దర్శించుకోవటం మా పూర్వజన్మ సుకృ తం అని, ఆశ్రమాన్ని దర్శించిన అనంతరం మాకు ఎన్నో అద్భుతమైన ఫలితాలు దక్కాయని హోమా నికి హాజరైన భక్తులు అన్నారు. హోమంలో పాల్గొ న్న హోమం అనంతరం అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి దివ్య అనుగ్రహం పొందారు.

# స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు పట్ల హర్షం

### తెగ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను



**భద్రాచలం, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి )**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలకు బంజారా ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం పట్ల తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (తెగ) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ హర్షం వ్యక్తంచేశా రు. తెలంగాణ గిరిజన ఉద్యోగుల సం క్షేమ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారా జ్ 286 జయం తి సందర్భంగా ఫిబ్రవరి 15న బంజారా ఉద్యోగులకు స్పె షల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. బంజారాలలో ఉన్న అపోహలు,మూఢ నమ్మకాలను నిర్మూలించి,బంజారా సం చార జీవన విధానంలో సంస్కరణలు తీసుకొచ్చి తండాల్లో నివాసం ఉండే విధంగా కృషి చేశారని తల్లిదండ్రులను, స్త్రీలను గౌరవించాలని , ప్రకృతిని మరియు వన్య ప్రాణులను కాపాడాలని బోధించారని కనుకనే సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సాధువు, సామాజిక-మత సంస్కర్త .హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారాలకు ఆదర్శపు రుషుడయ్యారు. సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖల బంజార ఉద్యోగులు పాల్గొ నేం దుకు వీలుగా స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వానికి తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖ మ్మం జిల్లా శాఖ తరుపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ధరావత్ వసంతకు మా రి సంఘ నాయకులు తులసి రామ్, అజయ్, శేఖర్, కృష్ణ, వీరన్న గారు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి - మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్





**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :**
యువత క్రీడల్లో రాణించాలని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో గల రాజీవ్ నగర్ కాలనీలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సూపర్–8 క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. సమాజంలో ఇప్పుడు యువకుల సాంద్రత ఎక్కువగా ఉందని యువత చెడు మార్గాలలో పయనించకుండా ఉండటానికి ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. బూర్గంపాడు మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ సూపర్–8కు విశేష ఆదరణతో యువకులు పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఎందరో మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంతాల నుండి ఆటల్లో రాణించి రాష్ట్ర దేశ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు. మన భద్రాచలంకు చెందిన గొంగడి త్రిష ప్రపంచ స్థాయిలో మహిళా టోర్నమెంట్లో అద్భుత ప్రతిభను చాటి మన భద్రాచలం ఈ ప్రాంత ప్రతిష్టను పెంచిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సారపాక సంతు సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

**లక్ష్మీదేవి పల్లి, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :**
బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మచారి గా, సంఘసంస్కర్త గా, ఆధ్యాత్మిక గురువుగా ఎన్నో బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచిన సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ని శనివారం జరుపుకోవడం జరుగుతుందని లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ తెలిపారు. ఈ వేడుకలను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశ హితంకోసం కష్టకాలంలో గోవుల సహకారంతో 'లదనీ' రవాణా వ్యవస్థను స్థాపించి, కొత్త కొత్త దారులు ఏర్పరచుకుంటు ఆహారధాన్యాలు, వస్తు సామగ్రిని ప్రజలకు, రాజులకు, ఆయుధాలను సైనికులను సమయానికి అందించి మన్ననలు పొందారని చెప్పారు. బంజారాలు దేశ నిర్మాణం, రక్షణ, పురోగతిలో చేసిన కృషి, సేవలు, త్యాగాలు, వారి ఆధ్యాత్మిక గురువుల ధార్మికత, వైవిధ్యభరిత జీవనంలోని సంస్కృతి వారసత్వ సంపద గణనీయమైనదని అన్నారు. అచంచల దేశ భక్తితో బంజారాలు ఆంగ్లేయుల అరాచకాలను తీవ్రంగా ప్రతిఘటించినందుకు వారిని క్రిమినల్ ట్రైబల్స్ గా చిత్రీకరించి, వారి జీవన ఆధారమైన లదని వ్యవస్థను ధ్వంసం చేసి, మాన, ప్రాణాలను హరించారు. ఇలాంటి తరుణంలో జగదాంబ మాత అనుగ్రహంతో సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిలో 15 ఫిబ్రవరి, 1739లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గుత్తిలో జన్మించారు. బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మచారి గా, సంఘసంస్కర్త గా, ఆద్యాత్మిక గురువుగా ఎన్నొ బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచుతూ, సమాజంతో పాటు ముఖ్యంగా బంజరాలలో , పరివర్తన, సంస్కరణకు తను ఒక



ప్రయోగశాలగా మారి, బంజారాల ఉన్నతికి తన జీవితాన్ని జాతికి అంకితం చేసారు. త్యాగదనులైన సేవాలాల్ బంజారాల ఆరాధ్యదైవంగా సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ గా దేశంలోని 12 కోట్లు, విదేశాల లోని బంజారాలచే నిత్యం భోఘ్ భండారోతో పూజించ బడుతున్నారు. వేల సంవత్సరాలుగా దాగి ఉన్న బంజారాల విశిష్టతను అక్టోబర్ 2024లో మహారాష్ట్రలోని పొరదేవి లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బంజారాల విశిష్టతను ప్రపంచానికి ప్రకటిస్తూ, సభలో హాథిరాం బావాజీ, సంత్ సేవాలాల్ మహారాజ్, రాంరావు మహారాజ్ వంటి ఆధ్యాత్మిక మహనీయుల సేవలను కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ సంత్ సేవాలాల్ మహారాజ్, జయంతి (15ఫిబ్రవరి)ని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. అదే విధంగా ఫిబ్రవరి 17వ తారీఖున ఎదురుగడ్డలో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు

**భద్రాచలం, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వీఐపీల తాకిడి రోజురోజుకు అంతకంతకూ పెరుగుతుంది. దేశ నలుమూలల నుంచి పేరుగాంచిన ప్రముఖ భద్రాచలంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకునేందుకు రావడమే కాకుండా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రకృతి అందాల నిలయంగా పిలిచే పాపికొండల విహారయాత్రకు అత్యంత ఆసక్తి చూపుతున్నారు. శుక్రవారం సైతం రామాలయంలో వీఐపీల సందడి నెలకొన్నది. ఖమ్మం నగర మాజీ మేయర్ నీరజ కుటుంబసభ్యులతో రామయ్య ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా రోహిణి గ్రూప్ అధినేత రామబ్రహ్మం, కమర్షియల్ చాంపియన్ అశోక్ రెడ్డి, యూనిట్ లీడ్ జీవీఎస్ నాయుడు, క్లస్టర్ కమర్షియల్ లీడ్ ఇండియా మోహన్ బాబులు రామయ్యను



దర్శించుకుని నిత్యకల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రామాలయం సందర్శనకు వచ్చే యాత్రికులకు ఆలయ అధికారులు చేపట్టిన ఏర్పాట్ల పట్ల భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు వేసవి నేపథ్యంలో జలప్రసాదంతో పాటు మజ్జిగను అందించారు. భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అన్న ప్రసాదం సైతం అందించడం అభినందనీయమని అభిప్రాయపడుతున్నారు.

# భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారు జామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. స్వామివారి నిత్యక ల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించా రు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



# ఓణిల అలంకరణ, పంచె కట్టు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి :**
మండలంలోని బేతంపూడి గ్రామానికి చెందిన సిలివేరు రాము, నాగమణి కూతురు ఓణిల అలంకరణ, కొడుకు పంచెకట్టు వేడుకలకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వారిద్దరిని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, గణేష్, భద్రు, బాబు, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు నివారించేందుకు .. సింగరేణి ఉద్యోగులకు అవగాహన సదస్సు

**డిఎస్పీ చంద్రబాను**



**టేకులపల్లి, ఫిబ్రవరి 14,ప్రజాజ్యోతి :**
మండలంలోని కోయగూడెం ఓసిలో పనిచేస్తున్నటువంటి సింగరేణి అధికారులకు, సిబ్బందికి శుక్రవారం డీఎస్పీ చంద్ర భాను ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జరిగే దొంగతనాల గురించి, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా సీసీ కెమెరాలు దొంగతనాలు జరగకుండా ఎంతో ప్రాముఖ్యనిస్తాయని తెలిపారు. దొంగతనాల గురించి సింగరేణిలో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు వారు అందించారు. అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు, రోడ్డు భద్రత,డ్రగ్స్, ఇల్లీగల్ యాక్టివిటీస్ గురించి వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.సురేష్ బోడుఎస్సై పి శ్రీకాంత్, కోయగూడెం ఓసి ప్రాజెక్టు మేనేజర్ సౌరబ్ సుమన్, డిప్యూటీ మేనేజర్ రవికుమార్, అండర్ మేనేజర్ మధుసూదన్, సెక్యూరిటీ ఇన్చార్జ్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

# వికె ఓసి కంపెనీని పర్మినెంట్ ఉద్యోగులతో నడపాలి : హెచ్ఎం ఎస్



**కొత్తగూడెం సింగరేణి , ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :**
కొత్తగూడెం ఏరియా లో వికె ఓసి మరో కిష్టరం ఓసి లాగా కాకుండా వికె ఓసి లో కంపెనీ పెర్మినెంట్ ఉద్యోగుల తో నడిపించాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కోతగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ చేతుల మీదుగా మెమోరాండము అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీగా అసిఫ్ పివికె 5 పిట్ సెక్రటరీ చిట్టిబాబు .కిష్టరం ఓసి ఫిట్ సెక్రటరీ అబ్దుల్ మోగిని ..ఏరియా ఇంచార్జి సాంబశివరావు . ఇంఛార్జి వరానంద్ .బ్రాంచ్ మెంబెర్ లక్ష్మణ్ . ఎండి. కరీం, కార్యకర్తలు పాల్గొన్నారు .

## సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన కోరం సురేందర్



*టేకులపల్లి, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి :*

మండలంలోని బద్దుతండ పంచాయతీ సంధ్య తండ గ్రామంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎవరికి ఎటువంటి అన్యాయం జరగదని అన్నారు. ప్రతి ఊరిలో ప్రతి బజార్ ను అభివృద్ధి పనులను వేగవంతంగా జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పల్లెటూర్లను పట్టణాల మాదిరిగా రూపుదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, పోషాలు, తులసిరాం, గంగారామ్, భూక్యా సర్దార్,మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మకంగా ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



*ఇల్లెందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి :*

ఇల్లెందు పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల స్మశాన వాటిక స్థలాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ స్థలానికి సంబంధించి ముస్లిం, క్రైస్తవులకు మధ్య గత కొంతకాలంగా తగాదాలు తలెత్తుతున్నాయని, ఇరువురు స్థలం మాదంటే మాది అని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి ఇద్దరి వద్ద ఉన్న స్థల పత్రాలను పరిశీలించారు. ఇద్దరు తహసీల్దార్ వద్ద సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ఉన్న ఆధారాలతో కోర్టులో తేల్చుకోవాలన్నారు. తరచూ కలెక్టర్, పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం తగదన్నారు. ఇరు పక్షాలు సమస్యను పరిష్కరించుకోకుంటే ఈ స్థలంలో ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*టేకులపల్లి, ఫిబ్రవరి 14,ప్రజాజ్యోతి :*

మండలంలోని బిల్లుడు తండ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. ఈ ట్రాక్టర్లను వాటి డ్రైవర్లను పట్టుకొని విచారించగా,వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని పోలీస్ స్టేషన్ తరలించామని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**నిర్లక్ష్యం వహించిన వారిపై వేటు తప్పదు**

**గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

*కొత్తగూడెం, ఫిబ్రవరి14 ప్రజాజ్యోతి :*





హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని , విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రొంపేడు గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా?మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? మెనూ ఎలా ఉంది?అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వద్దే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినికు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తహసీల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిబిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**– ఐటీడీఏ పీవో రాహుల్**

*భద్రాచలం, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :*




గిరిజన విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాల, బాలికలు తమ కోర్సులను విజయవంతంగా పూర్తిచేసి తదుపరి కోర్సులు ఏం చదివితే ఎలాంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగిన ఎంపిక చేసుకుని విద్యలో రాణించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కూనవరం రోడ్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవో మాట్లాడుతూ ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య, ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని, ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని.. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాల, బాలికల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై పూర్తి అవగాహన కల్పించాలని, ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా ఉపాధ్యాయులు బాల, బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించి స్టడీ అవర్స్ ఖచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యాసంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్షను నిర్వహిస్తున్నామని, ప్రతి స్కూల్ నుంచి ఐదుగురు పిల్లలను ఎంపిక చేసి ప్రోత్సాహక పరీక్షకు పంపాలన్నారు. పది, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో గిరిజన విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణతశాతం పెంచుకోవచ్చన్నారు . కెరీర్ గైడెన్స్పై తహశీల్దార్ అధికారులతో కలిసి పిల్లలకు అవగాహన కల్పించి ప్రయోజనాలను అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు నిర్వహించాలన్నారు. కెరీర్ గైడెన్సు సంబంధించి బాల, బాలికలను సమీక్షలో అడిగి వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డీడీలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఏసీఎంఓ రమణయ్య, ఐటీడీఏ స్పెషలాఫీసర్లు, ఏటీడీవోలు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పాఠశాల నందు క్రీడా సామాగ్రి పంపిణి కార్యక్రమం

*ఆళ్ళపల్లి. ఫిబ్రవరి14. ప్రజాజ్యోతి*

ఆళ్ళపల్లి మండల పరిధిలో గల మైలారం గ్రామ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆధ్వర్యం లో పాఠశాల లో క్రీడా సామాగ్రి మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శాంతారావు. మాట్లాడుతూ పిల్లలు క్రీడల పట్ల చాలా ఉత్సాహంగా పాల్గొని క్రీడల పట్ల ఎక్కువగా ఆసక్తి చూపి ఆటలాడాలని ఆటలు ఆడటం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని క్రీడల పట్ల ఎక్కువ అభివృద్ధి కలిగి ఉండాలని ఈ క్రీడలు ఆడడం వల్ల జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మనం ఎంపికై మన ఊరికి పాఠశాలకి జిల్లాకు మండలాలకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని చదువు పట్ల ఆసక్తి కనబరిచి ఆటల పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాలని అన్ని విషయాలలో భయం లేకుండా ప్రత్యేక శ్రద్ధతో విద్య నేర్చుకోవాలని సూచించారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు.మాట్లాడుతూ చదువు క్రీడా మనకు రెండు కళ్ళు లాంటివి అని రెండిటిపట్ల మనం ఎక్కువగా ఆసక్తి చూపించాలని అన్ని విషయాలలో ముందుండాలని చదువుని కానీ ఆటలు గాని నిర్లక్ష్యంగా ఉండదని మంచి ప్రతిభతో పేరు తెచ్చుకోవాలని సూచించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి కుమార్ రాజా అంగన్వాడి టీచర్ బాయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

